సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 270 పేజీలు: 8 బుధవారం 12 -2-2025 వెల: 5/రూ -


**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

## పంజాబ్ సీఎంగా కేజ్రీవాల్?

**లూధియానా ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం**
**మాన్‌పై ఆప్ ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ పంజాబ్ సీఎం కావాలని యోచిస్తున్నారా? అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. త్వరలో లూధియానాలో జరగబోయే ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి, మాన్‌ను తప్పించి...కేజ్రీవాల్ పంజాబ్ సీఎం అయ్యే అవకాశాలున్నాయని

2లో

## నేడు ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో వైఎస్ జగన్ సమావేశం



అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధువారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించిన నేతలతో సమావేశం కానున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు.

## ఏఐతో ఉద్యోగాలు పోవు..

- పారిస్ ఏఐ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ
- కృత్రిమ మేధ వాడకం వల్ల కేవలం ఉద్యోగాల స్వభావమే మారుతుంది
- కొత్త రకాల ఉద్యోగాలు పుట్టుకొస్తాయి.. అందుకుతగ్గ నైపుణ్యాలు సాధించాలి
- పారిస్ ఏఐ యాక్షన్ సమ్మిట్-2025లో యువతకు ప్రధాని మోదీ ఉద్బోధ
- 'ఏఐ ఫౌండేషన్', 'సుస్థిర ఏఐ మండలి' ఏర్పాటు నిర్ణయంపై హర్షం
- తదుపరి ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు ఇండియా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన




2లో




# 8 నెలల కృషితో మంచి ఫలితాలు

- కీలక సమయంలో అలసత్వం కుదరదు..
- అధికారులు కొత్తగా ఆలోచించాలి
- డబ్బుల్లేవని ఆలోచనలను ఆపొద్దు
- సీఎంవో స్థాయిలో 'ఇన్నోవేషన్ సెంటర్'
- ముగ్గురు అధికారులతో కమిటీ
- ఇంట్లో కూర్చుంటే సమస్యలు తెలియవు
- ప్రతి నెలా 3-4 జిల్లాల్లో తిరగాలి
- సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం
- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- సూటిగా సాగిన 'కార్యదర్శుల సదస్సు'

అమరావతి: "ఇప్పుడిప్పుడే పాలన గాడిన పడుతోంది. కీలకమైన ఈ సమయంలో నిర్లిప్తత, అలసత్వం కుదరదు. వేగం పెంచాల్సిందే" అని అన్ని శాఖల కార్యదర్శులు, ఆపైస్థాయి అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలన్నారు. ఆయన మంగళవారం సచివాలయంలో కార్యదర్శులు, మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటిదాకా కలెక్టర్ల సదస్సు మాత్రమే ఉదయం నుంచి సాయంత్రం దాకా, ఆ మరుసటి రోజూ నిర్వహించిన సందర్భా లున్నాయి. తొలిసారిగా కార్యదర్శులతో ఉదయం నుంచి రాత్రిదాకా దాదాపు 10 గంటలపాటు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. అదీ మూసపద్ధతిలో కాకుండా... సూటిగా, స్పష్టంగా దిశా నిర్దేశం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన విధానాలు, ప్రజోపయోగ పథకాలపై అధ్యయనం చేయాలని... వాటిలో రాష్ట్రంలోని పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా ఉండేవాటిని ఎంపిక చేసి ఒక నివేదిక ఇవ్వాలని అన్ని శాఖలను ఆదేశించారు. వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. "డబ్బుల్లేవు... ఇది చేయలేం అని మంచి ప్రతిపాదనలు, ఆలోచనలను పక్కన పడేయవద్దు. తక్కువ వ్యయంతోనే

- మిగతా 2వ పేజీలో

# 'స్థానిక' తేదీలపై నేడు స్పష్టత!



- బీసీ రిజర్వేషన్లూ ఖరారయ్యే అవకాశం
- ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశం
- డెడికేటెడ్ కమిషన్ నివేదికపై చర్చించనున్న సీఎం, మంత్రులు, అధికారులు
- ఈ నెల 17 లోగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలకు చాన్స్
- ఎన్నికల సన్నాహాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం నిమగ్నం

2లో

## రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలు

**అధికారులు, మంత్రులకు ముఖ్యమంత్రి ఆదేశం**

**వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**




అమరావతి:ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని, వారి సమస్యలను ఓపికగా విని, సానుకూలంగా స్పందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం ఏమన్నది మంత్రి పార్థసారథి విలేకరులకు తెలిపారు. "గత ప్రభుత్వం విధ్వంస పరిపాలన చేసింది. వ్యవస్థలను కూల్చివేసింది. దీంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. ప్రజల ఆశలను సాకారం చేసేవిధంగా శాఖలు పని చేయాలి. దానికి అనుగుణంగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. వ్యవస్థలకు మళ్లీ పూర్వవైభవం తీసుకు వచ్చి రాష్ట్ర పరిస్థితులను గాడిలో పెట్టాలి. ఈ-ఆఫీసు అమలుపై అధికారులు సమీక్షలు నిర్వహించాలి. ప్రభుత్వంలోని అన్ని శాఖలను నెలాఖరుకల్లా ఈ-ఆఫీసతో అనుసంధానం చేయాలి. ప్రజలతో వ్యవహరించే తీరు బాగుండాలి. వారు సంతృప్తిపడే విధంగా అధికారుల ప్రవర్తన ఉండాలి. వారి సమస్యలు ఓపిగ్గా విని వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి."

- మిగతా 2వ పేజీలో



## శభాష్ ఖాకీ... ఇది కదా డ్యూటీ అంటే

అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : చుట్టూ చీకటి రాత్రి 11.21 అతి తక్కువ సమయం. రెండు జిల్లాల దూరం కాపాడాల్సిన ఒక నిండు ప్రాణం.మూడు ఖాకీలు ఒక్కటైన తరుణం.ఆపై విజయం.6 నిమిషాల్లో అయినవిల్లి నుంచి అన్నవరం సెల్ఫీ వీడియో పెట్టి

2లో



## 'మహా' విషాదం..

### మరణంలోనూ వీడని స్నేహబంధం

- మహా కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- మ్యాక్సీక్యాబ్‌ను అతివేగంగా దూసుకొచ్చి ఢీకొట్టిన ట్రక్
- ఏడుగురు హైదరాబాద్‌వాసుల మృతి
- రోడ్డునపడ్డ ఏడు కుటుంబాలు
- మరణంలోనూ వీడని స్నేహబంధం
- ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

ఉప్పల్/మల్లాపూర్: మహా కుంభమేళా ప్రయాణం హైదరాబాద్‌కు చెందిన ఏడు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తిరుగుప్రయాణంలో ఉన్న ఆ ఇంటి పెద్దల్ని రోడ్డు ప్రమాదం కబళించింది. మరో ఇద్దరిని తీవ్రంగా గాయపర్చింది. మహా కుంభమేళా

- మిగతా 2వ పేజీలో

ప్రజల అస్త్రం

బుధవారం
12 -2-2025

## 8 నెలల కృషితో మంచి ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

వాటిని అమలు చేయడంపై ఆలోచించండి.వాటికి కేంద్రం నుంచి ఎలాంటి మద్దతు తీసుకోవచ్చో చూడండి" అని స్పష్టం చేశారు. దీనికోసం సీఎంవో స్థాయిలో 'ఇన్నోవేషన్ సెంటర్' ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటికప్పుడే సౌరభ్ గౌర్, కాటమనేని భాస్కర్, కోన శశిధర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

**జిల్లాలకు వెళ్లండి...**

'రేసుగుర్రాల్లో జోష్ ఏదీ' అంటూ అధికారుల తీరుపై 'ఆంధ్రజ్యోతి' మంగళవారం ప్రత్యేక కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఇందులోని అంశాలను ముఖ్యమంత్రి పరోక్షంగా ప్రస్తావించారు. "ఐఏఎసలకు సమాజంలో మంచి పేరుంది. మీరు సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు నమ్ముతారు. మంచి స్థానాల్లో ఉన్నారు... మంచి చేయాలి" అని హితవు పలికారు. ఇళ్లలో కూర్చుని పని చేస్తే క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలియవన్నారు. గ్రూప్-1 అధికారులనుంచి ప్రతి ఒక్కరూ ఏప్రిల్ నుంచి ప్రతి నెలా కనీసం మూడు నాలుగు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. అధికారులు గ్రామాలకు వెళ్లే అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రణాళిక రూపొందిస్తారని చెప్పారు.

**ఫిర్యాదులు ఎందుకొస్తున్నాయి?**

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, పోలీసు, విద్యా శాఖలకు సంబంధించి ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని చెప్పారు. 'దీనికి కారణాలేమిటో తెలుసుకోండి. సమస్యలు పరిష్కరించండి. వాటిని సరైన కోణంలో చూడండి. అంతే తప్ప... ఫిర్యాదు చేసిన వారిపై విసుక్కోవద్దు" అని హితవు పలికారు. "ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయంటే... ఆ శాఖ సరిగా పనిచేయనట్టే లెక్క. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు లా అండ్ ఆర్డర్ సమస్యలుగా మారే పరిస్థితి వస్తోంది. నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత మీదే" అని అధికారులకు స్పష్టం చేశారు. సులువుగా, సరళంగా పౌర సేవలు అందించేందుకు ఉద్దేశించిన 'వాట్సాప్ గవర్నెన్స్'ను సమర్థంగా ఉపయోగించుకోవాలని అన్ని శాఖలను ముఖ్యమంత్రి ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండొద్దని స్పష్టం చేశారు. 'పాలనను సరళీకరించాలి. ఇందుకు టెక్నాలజీయే మార్గం" అని తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలి. 15శాతం వృద్ధి రేటును సాధించ డం, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు చేర్చడమే లక్ష్యం. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది ధ్యేయం. తెలంగాణలో పోలిస్తే జీఎస్‌డీపీలో రూ.87,000 కోట్ల లోటు ఉంది. జీఎస్‌డీపీ లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరం. రాష్ట్రంలో కొనుగోలు శక్తిని పెంచాలి. కేంద్రం వద్ద మిగిలిన నిధులను అందిపుచ్చుకోవాలి. కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవడానికి మంత్రులు, అధికారులు కృషి చేయాలి. స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధించడానికి రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి. జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలి. జీఎస్‌డీపీ వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేయాలి. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు మారాలి. మున్సిపల్, రెవెన్యూ, హోం, పంచాయతీరాజ్, పౌర సరఫరాల విభాగాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. పెన్షన్ల పంపిణీలో లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తించొద్దు. పెన్షన్లు ఇచ్చేటప్పుడు అధికారుల తీరుబాగుండాలి. ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతర శిక్షణ కోసం మిషన్ కర్మయోగి కార్యక్రమం, నైపుణ్యాభివృద్ధికి ఐఎండీ స్విట్జర్లాండ్ సహకారం తీసుకోవాలి. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలకు పీఎంజీ విధానాన్ని రాష్ట్రంలోని అన్ని శాఖలు ఈ నెలాఖరులోగా అనుసంధానం చేయాలి. రాష్ట్రంలో రూ. 50 కోట్లు విలువైన ప్రతి ప్రాజెక్టును పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టు అమలులో సమస్యలు త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలి" .

## శభాష్ ఖాకీ... ఇది కదా డ్యూటీ అంటే

(మొదటి పేజీ తరువాయి)



ఆత్మహత్యచేసుకుందామనుకున్న వ్యక్తిని 6 నిమిషాల్లో కాపాడిన పోలీసులు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన యువకుడు సెల్ఫీ వీడియో పెట్టి చనిపోయేందుకు సిద్ధమైయ్యాడు.వివరాల్లోకి వెళితే కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంకు చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో చనిపోదామని నిర్ణయించుకున్నాడు.ఆ తర్వాత తనకు కావలసిన బంధువులకి సెల్ఫీ వీడియో పెట్టి ఉరి వేసుకుని చనిపోదామని నిర్ణయించుకున్న సమయంలో పి.గన్నవరం సీ.ఐ భీమరాజుకు వచ్చిన సమాచారం మేరకు వెంటనే అతను ఫోన్ నెంబర్ ని ట్రేస్ చేయడం కోసం ఐటీ కోర్ లో పనిచేస్తున్న జాఫర్ కు పంపించారు.వెంటనే స్విచ్ ఆఫ్ లో ఉన్న మొబైల్ ను క్రెడియన్షియల్స్ ఉపయోగించి సెల్ ఐడి తో లాస్ట్ లొకేషన్ ను కనుగొన్న జాఫర్.వెంటనే ఆ లొకేషన్ ను సీ.ఐ భీమరాజుకు షేర్ చేసారు.వెంటనే ఆ లొకేషన్ చూసిన సీ.ఐ భీమరాజు కాకినాడ జిల్లా అన్నవరంలో లొకేషన్ రావడంతో వెంటనే అన్నవరం ఎస్సై శ్రీహరి ని లైన్ లోకి తీసుకొన్నారు. అన్నవరం ఎస్ఐ శ్రీహరి వెంటనే వాళ్ళ సిబ్బందిని ఆ లొకేషన్ కి పంపించడంతోపాటు ఆ వీడియో వెనకాల ఉన్న రూమ్ లాడ్జి రూమ్ లాగా అనిపించడంతో అన్నవరంలో ఉన్న లాడ్జి ఓనర్స్ గ్రూపులో దాన్ని షేర్ చేసి వాళ్లందర్నీ కూడా అలెర్ట్ చేసారు.వెంటనే ఒక లాడ్జ్ యజమాని అతడిని గుర్తించి సరిగ్గా ఉరివేసుకొనె సమయంలో తలుపు బద్దలు కొట్టి అతన్ని కాపాడారు. ఈ మొత్తం వ్యవహారం అంతా రాత్రి 11:21 నుంచి 11:27 మధ్యలో కేవలం ఆరు (6) నిమిషాల వ్యవధిలోనే జరగడంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. ఈ ప్రయత్నంలో విజయం సాధించి ఆ వ్యక్తిని కాపాడిన సీ.ఐ భీమరాజుకి, అన్నవరం ఎస్.ఐ శ్రీహరికి, ఐ.టీ కోర్ కానిస్టేబుల్ జాఫర్ కి గ్రామస్తులు, ఇది కదా పోలీస్ అంటే అంటూ అభినందనలు తెలుపుతున్నారు. సహబాస్ పోలీస్ అన్నా...

# ఏఐతో ఉద్యోగాలు పోవు..

పారిస్: అన్ని రంగాల్లోకి దూసుకొస్తున్న కృత్రిమ మేధ (ఏఐ)తో ఉద్యోగాలు మాయమవుతాయన్న భయాలను ప్రధాని నరేంద్ర మోదీ అంతర్జాతీయ వేదికగా పటాపంచలు చేశారు. సాంకేతికత వాడ కం వల్ల ఉద్యోగాలు కనుమరుగుకావని తేల్చిచెప్పారు. కేవలం ఉద్యోగాల స్వభావమే మారుతుందని స్పష్టం చేశారు. ఏఐ వాడకంతో కొత్త రకాల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి మంగళవారం ఏఐ యాక్షన్ సమ్మిట్%-%2025కు సహాధ్యక్షత వహించిన ప్రధాని మోదీ ఈ అంశంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఏఐ ఆధారిత భవిష్యత్తులో రాణించాలంటే నైపుణ్యాలను పెంచుకోవడం, వాటికి మెరుగులు దిద్దుకోవడంపై యువత దృష్టిపెట్టాలని సూచించారు. అదే సమయంలో ఓపెన్‌సోర్స్ ఆధారిత ఏఐ వినియోగంలో ప్రజావిశ్వాసం, పారదర్శకత పెంచేలా, ఈ రంగంలో వివక్షను రూపుమాపేలా ప్రపంచ మార్గదర్శకాల రూపకల్పనకు ఉమ్మడి చర్యలు చేపట్టాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. 'కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాలు పోతాయనేది అత్యధికం మందిని కలవరపరిచే అంశం. కానీ టెక్నాలజీ వల్ల పని మాయం కాదని చరిత్ర చాటిచెప్పింది. కేవలం పని స్వభావం మారి కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. అందుకు తగ్గట్లుగా మనల్ని మనం మలుచుకోవాలి. నైపుణ్యాలకు పదును పెట్టుకోవాలి. కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి'అని మోదీ సూచించారు. ఈ శతాబ్దిలో కృత్రిమ మేధ మానవాళికి కోడ్‌ను రాస్తోందని.. కానీ మానవ చరిత్రలోని ఇతర మైలురాళ్లకన్నా ఇది ఎంతో విభిన్నమైనదన్నారు. "ఏఐ ఇప్పటికే మన రాజకీయ, ఆర్థిక, భద్రతా రంగాలతోపాటు సమాజాన్ని పునర్నిర్మిస్తోంది. విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలను మెరుగుపరచడం ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏఐ మార్చగలదు. ఇంకెన్నింటినో చేయగలదు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను మరింత సులభంగా, వేగంగా చేరుకోవడంలో దోహదపడగలదు. ఇందుకోసం మనం మన వనరులు, ప్రతిభను ఏకం చేయాలి'అని మోదీ పేర్కొన్నారు. ఓపెన్ నెట్‌వర్క్, యాక్సెసబుల్ నెట్‌వర్క్ సాయంతో తక్కువ ఖర్చుతోనే భారత్ 140 కోట్ల మందికిపైగా ప్రజల డిజిటల్‌పరమైన మౌలిక వసతులను విజయవంతంగా అభివృద్ధి చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. 'ప్రజాపయోజనాల కోసం మేం ఏఐ అప్లికేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. భారత్‌లోని భిన్నత్వాన్ని దృష్టిలో పెట్టుకొని సొంతంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం)ను అభివృద్ధి చేస్తున్నాం'అని మోదీ తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులకు అందుబాటు ధరలో సాంకేతిక వనరులను అందించేందుకు ప్రత్యేకమైన ప్రభుత్వ%-%ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిని భారత్ అభివృద్ధి చేసిందన్నారు. ఏఐ భవిత ఉన్నతంగా, అందరికీ అందుబాటులో ఉండే విషయంలో భారత్ తన అనుభవాన్ని, నైపుణ్యాన్ని ప్రపంచంతో పంచుకొనేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. డేటా సాధికారత, పరిరక్షక వ్యవస్థ ద్వారా డేటా శక్తిని అందిపుచ్చుకుందని వివరించారు. 'మేం డిజిటల్ కామర్స్‌ను ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ అందుబాటులోకి వచ్చేలా చేశాం. భారత్ తీసుకొచ్చిన నేషనల్ ఏఐ మిషన్‌కు ఈ దృక్పథమే పునాది. మా హయాంలో జీ20 దేశాలకు సారథ్యం వహించినప్పుడు కృత్రిమ మేధ వాడకం బాధ్యతాయుతంగా ఉండేలా, అందరి మంచికి ఉపయోగపడాలనే విషయంలో ఏకాభిప్రాయం సాధించాం. ప్రస్తుతం ఏఐ వినియోగం, డేటా గోప్యతకు సాంకేతిక పరిష్కారాలు కనుగొనడంలో భారత్ ముందుంది'అని మోదీ తెలిపారు.

## 'స్థానిక' తేదీలపై నేడు స్పష్టత!

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల తేదీలతో పాటు బీసీ రిజర్వేషన్ల ఖరారుపైనా బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టత వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల అధికారులు ఈ భేటీలో పాల్గొననున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. బీసీ రిజర్వేషన్లపై ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ ఇప్పటికే నివేదికను సమర్పించిన నేపథ్యంలో, నివేదికపై చర్చించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోటాను ఖరారు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, అదే జరిగితే అయిదారు రోజుల్లోనే అంటే ఈ నెల 17 లోగానే స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) విడుదల చేయవచ్చని చెబుతున్నారు. అలాగే ముందుగా ఏ ఎన్నికలు జరపాలి?, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా..?, లేక గ్రామపంచాయతీ ఎన్నికలా?.. ఏయే తేదీల్లో వీటిని నిర్వహించాలి? అనే దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**వారం తేడాతోనే రెండు ఎన్నికలు!**

ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించినా లేదా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించినా, వారం రోజుల తేడాతోనే రెండు ఎన్నికలూ నిర్వహించేందుకు ఎస్ఈసీ సిద్ధమైంది. షెడ్యూల్‌ను ప్రకటించాక 21 రోజుల్లోనే ఆ ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ అంతా ముగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికలకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడానికి వీలుగా వారం రోజుల్లో సీఎస్, డీజీపీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించవచ్చని తెలిసింది. తదనుగుణంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లేదా ప్రత్యక్షంగా ఎస్ఈసీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాలను మండలాలు, జిల్లా పరిషత్‌లలో ప్రదర్శించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ కూడా మొదలైంది. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి శిక్షణా కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. ఇవన్నీ ఈ నెల 15 కల్లా పూర్తవుతాయని, షెడ్యూల్ వెలువడిన వెంటనే సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యరంగంలోకి దిగుతారని పంచాతీరాజ్, ఎస్ఈసీ అధికారులు చెబుతున్నారు.

**తొలుత ఎంపీటీసీ ఎన్నికలే..?**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరంగా క్షేత్రస్థాయిలో చేస్తున్న ఏర్పాట్లు, అధికారులు, సిబ్బంది పరంగా నిర్వహిస్తున్న సమీక్షలను బట్టి చూస్తే మాత్రం ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలే జరిగే సూచనలున్నాయి. బుధవారం ఉదయం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై



జిల్లా కలెక్టర్లు (హైదరాబాద్ మినహా), అదనపు కలెక్టర్లు (స్థానికసంస్థలు), ఆర్డీవోలు, సీఈవోలకు పంచాయతీరాజ్ శాఖ శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు కమిషనరేట్ కార్యాలయం నుంచి లేఖ పంపించారు. మరోవైపు క్షేత్రస్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై పంచాయతీరాజ్ శాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల కోటా ఖరారు చేయగానే.. వచ్చే 3,4 రోజుల్లోనే పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌ల స్థాయిల్లో (స్థానికంగా జీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు) జనాభాకు అనుగుణంగా ఎక్కడికక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను పీఆర్ శాఖ నిర్ణయించనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా కాకుండా...స్థానికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా ప్రకారం హెచ్చుతగ్గుల్లో ఉంటాయని అధికార వర్గాల సమాచారం.

## పంజాబ్ సీఎంగా కేజ్రీవాల్?

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశమయ్యారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకే సమావేశం నిర్వహించారని పైకి చెబుతున్నా కేజ్రీవాల్ మనసులో మాట పంజాబ్ సీఎం పదవేనని తెలుస్తోంది. మరోవైపు, పంజాబ్‌లో కనీసం 40 మంది ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు జరుపుతున్నారని కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బాజ్వా చెప్పడం కలకలం రేపింది. పంజాబ్ ఆప్‌లో చీలిక తప్పదనే వదంతులకు ఆయన వ్యాఖ్యలు ఆజ్యం పోశాయి. చాలామంది ఆప్ ఎమ్మెల్యేలు సీఎం మాన్ వ్యవహారశైలిపై అసంతృప్తిగా ఉన్నారని, నిజానికి చీలికను తప్పించేందుకే కేజ్రీవాల్ ఢిల్లీలో సమావేశం నిర్వహించారని ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ నేతల ప్రచారాన్ని సీఎం మాన్ కొట్టిపారేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగరని, వేరే పార్టీల్లోకి వెళ్లరని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, పదవి లేనిది కేజ్రీవాల్‌కు దిక్కుతోచదని, అధికారం లేకుండా ఆయన ఉండలేరని బీజేపీ ఎమ్మెల్యే మణిందర్ సింగ్ సిర్సా చెప్పారు. పంజాబ్ సీఎం కావాలని ఆయన పగటి కలలు కంటున్నారని, అయితే పంజాబ్ ఎమ్మెల్యేలు ఆత్మగౌరవం ఉన్న వాళ్లని, కేజ్రీవాల్‌ను పంజాబ్ సీఎం కానీయరని సిర్సా చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌జీందర్ సింగ్ రంధావా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ కనుక పంజాబ్ సీఎం అయితే రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు తప్పవని ఆయన జోస్యం చెప్పారు. ఒకవేళ పంజాబ్ సీఎం పదవి కాదనుకున్న పక్షంలో పార్టీని కాపాడుకునే క్రమంలో కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు వెళ్లేందుకు అవకాశముంది. ఇందుకోసం ఆప్ జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ పాఠక్‌తో రాజీనామా చేయించి ఆయన స్థానంలో పోటీ చేసే అవకాశముంది. రాజ్యసభకు వెళ్తే వివిధ పార్టీల జాతీయ స్థాయి నేతలతో సంప్రదింపులు జరిపేందుకు అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేసి రెండు రోజులు గడిచినా.. కొత్త ముఖ్యమంత్రిని బీజేపీ ఇంకా ఎంపిక చేయలేకపోతోంది. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధిస్తారన్న ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి బీరేన్‌సింగ్ రాజీనామా చేసిన రోజు నుంచే బీజేపీ తమ ఎమ్మెల్యేలతో ఇంఫాల్‌లో క్యాంపు నిర్వహిస్తోంది. ఆ పార్టీ ఈశాన్య రాష్ట్రాల ఇన్‌చార్జి సంబిత్ పాత్రా ఆధ్వర్యంలో ఈ క్యాంపు కొనసాగుతోంది. కానీ, కొత్తగా ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకోవాలన్న అంశంపై పార్టీలో ఇంకా ఏకాభిప్రాయం రాలేదు. దీంతో సంబిత్ పాత్రా మంగళవారం రాష్ట్ర గవర్నర్ అజయ్‌కుమార్ భల్లాను కలిసి పరిస్థితిని వివరించారు. వీరి భేటీ నేపథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి.

## 'మహా' విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన 8 మంది స్నేహితులు ఈనెల 8న నాచారం కార్తికేయ నగర్ నుంచి మ్యాక్సీ క్యాబ్‌లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లారు. ఈ వాహనంలో డ్రైవర్ సహా తొమ్మిది మంది ఉన్నారు. వీరంతా వారివారి కుటుంబాలను పోషించే వారే కావడం గమనార్హం. సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించి, చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో దర్శనాలను పూర్తి చేసుకుని మంగళవారం హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ విషయం తమ కుటుంబీకులకు ఫోన్ ద్వారా తెలిపారు. అయితే వీరి తిరుగు ప్రయాణం ప్రారంభమైన కొన్ని గంటల్లోనే ట్రక్కు రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. మధ్యప్రదేశ్‌లోని సిహోరా పోలీసుస్టేషన్ పరిధిలోని మోహ్లా%-%బార్గీ గ్రామాల మధ్య వీరి మ్యాక్సీ క్యాబ్ వాహనం ఘోర ప్రమాదానికి గురైంది. కత్నీ వైపు నుంచి జబల్‌పూర్ వైపు వస్తుండగా.. ఓ వంతెనపై ఎదురుగా అతివేగంతో దూసుకొచ్చిన ఓ ట్రక్ బలంగా వారి వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోగా... తీవ్రగాయాలపాలైన శ్రీరాం బాలకిషన్ (62), నవీన్‌చారి జబల్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దుర్ఘటనతో నాచారంలోని కార్తికేయ నగర్, శ్రీరాంనగర్, చైతన్యపురిలో విషాదఛాయలు అలముకొన్నాయి. కుంభమేళాకు వెళ్లిన వీరంతా ప్రాణ స్నేహితులని, మంచిచెడులను పంచుకుంటూ కలివిడిగా ఉంటుండేవారని స్థానికులు చెబుతున్నారు. ఎక్కడకు వెళ్లినా కలిసే వెళ్తారని, మరణంలోనూ వీరి స్నేహబంధం వీడలేదని అంటున్నారు.

మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారు చనిపోయినట్లు సమాచారం అందడంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య అందేలా అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ, సహకారాలను అందించాలని, గాయపడిన వారికి సరైన చికిత్స అందించాలని కోరారు. ఫోన్‌లో బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి పరామర్శించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు.

అస్త్రం
బుధవారం
12 -2-2025

# రైతుకు తీవ్ర నష్టం మిగిల్చిన టమాటా

- దేవరాపల్లి హొల్ సేల్ మార్కెట్ ను ముంచెత్తిన టమాట
- కిలో రెండు రూపాయలకు పడిపోయిన వైనం-
- దిగాలు చెందుతున్న రైతన్నలు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** స్థానిక హొల్ సేల్ మార్కెట్లో టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. వారం రోజుల క్రితం వరకు ఆశాజనకంగా ఉన్న ధర గత రెండు రోజుల నుంచి ఘోరంగా పతనమైంది. స్థానిక మార్కెట్లో కిలో టమాటా రూ. 2కి పడిపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. 30 కేజీలు రూ. 80 నుంచి రూ. 50 పలికింది. ఈ ధరకు కూడా కొనేందుకు ఎవరు మొగ్గు చూపకపోవడంతో గంటల తరబడి ఎదురు చూసి గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో పెట్టుబడి సొమ్ము లేదు సరికదా కనీసం కూలి ధర, మార్కెట్ కు తరలించే రవాణా ఖర్చులు వచ్చే పరిస్థితి లేదని రైతు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం లేకపోయినా వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడితో సాగుచేసిన రైతుకు శ్రమే మిగులుతుందని రెండు నెలల క్రితం టమాటా ధరలు ఆకాశాన్ని అంటడంతో రైతులు టమాటా సాగుపై దృష్టి సారించారు. టమాటా పంట దిగుబడి అధికంగా ఉండడంతో నాలుగు రూపాయలు వెనకేసుకుందామని ఆశించిన తరుణంలో నిరాశే మిగిలింది. పంట చేతికందే సమయంలో ధర లేకపోవడంతో తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. మార్కెట్ కు పంటను తరలించేందుకు రవాణా ఖర్చులు రాని పరిస్థితి నెలకొనడంతో కొందరు పొలాల్లోనే టమాటా ను వదిలేస్తున్నారు. మార్కెట్ కు అధిక సంఖ్యలో సరుకు రావడం, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు రాకపోవడమే ధరలు పతనానికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో టమాటా ధర కేట్ సుమారు రూ.500 నుంచి రూ. 400 వరకు పలికింది. అది వారం దేవరాపల్లి హొల్సేల్ మార్కెట్లో క్రేటు రూ.80 మాత్రమే పలికింది. ఈ ధరకు కూడా బలవంతంగా అమ్మాల్సిన పరిస్థితి దాపురించింది. కనీసం రవాణా వార్జీలు కూడా రావడం లేదని, ప్రభుత్వం అదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు .



సుమారు వెయ్యి ఎకరాల్లో టమాటా సాగు..

దేవరాపల్లి మండలంలోని దేవరాపల్లి, రైవాడ, శ్రీరాంపురం, శంభవానిపాలెం, కాశీపురం, నాగయ్యపేట , సీతంపేట, మారేపల్లి, చేనులపాలెం, పెదనందిపల్లి, చిననందిపల్లి, తెనుగుపూడి తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో టమాటా సాగు చేశారు. ఎకరా సాగుకు ఎరువులు, సస్యరక్షణ కలిపి సుమారు రూ.80 వేల వరకు ఖర్చు కాగా ప్రస్తుతం కనీసం రూ.5 వేలు వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు. దీంతో అప్పుల్లో కూరు కుపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలి..**

పండించిన పంటను నిల్వ ఉంచేందుకు కాయగూరల మార్కెట్లో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పండించిన పంటలు నిల్వ చేసుకునే వెసులుబాటు లేకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకే విక్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక మార్కెట్లో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకోవాలని, అప్పుడే తమకు న్యాయం జరుగుతుందని కాయగూరల రైతులు ముక్త కంఠం కోరుతున్నారు.

# భారత రాజ్యాంగ చట్టాలను ఏనాడు రద్దు చేయం

- 170 యాక్ట్ ను మార్చే ఆలోచనలేదు
- మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు



**దేవీపట్నం.అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం మండలం రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు టిడిపి కార్యాలయంలో విలేకరులతోమాట్లాడుతూ 170 యాక్ట్ ను ఏనాడూ రద్దు చేసే ఆలోచన చేయలేదని ఎన్నడూ చేసే ఆలోచన కూడా లేదని స్పష్టం చేశారు.రాజ్యాంగ చట్ట చరిత్రలను టిడిపి అధినేతముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ గౌరవిస్తూ గిరిజన సాంప్రదాయలకు అడ్డు కూడా చెప్పరన్నారు.కూటమి ప్రభుత్వం కుల,మత రాజకీయాలకు లోన వకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేసే ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనన్నారు.

# దేవరాపల్లి పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డి.ఎం హెచ్.ఓ) పి.రవికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, మందులను పరిశీలించారు. పీహెచ్సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. హాస్పటల్ ప్రాంగణాన్ని పరిశీలించి,జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఆరా తీశారు. ప్రజలకు మెరుగై%ఎ%న ఆరోగ్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక వైద్యాధికారిణి ఈ.పూజ్య మేఘన ఆస్పత్రి పనితీరును డి.ఎం%డ%హెచ్.ఓ కి వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 3 లక్షల 36 వేల 681 మందికి నులిపురుగుల మాత్రలు విద్యార్థులకు వేయటానికి లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రస్తుతానికి,3 లక్షల23 వేల427 మంది విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు వేయడం జరిగిందని జిల్లాలోని పెన్షన్ల పరిశీలన జరుగుతుందని దీని గురించి ఐదు క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు ప్రస్తుత పీహెచ్సీ భవనం వర్షాలు పడితే సరిపోతుందని పరిశీలన చేయడం జరిగిందన్నారు నూతనంగా నిర్మిస్తున్న పిహెచ్సి అదనపు భవనాలను ఎంతవరకు పనులు జరిగాయని అడిగి తెలుసుకున్నారు పీహెచ్సీ పరిసరాలను పరిశీలన చేశారు ఈయన వెంట వైద్య సిబ్బంది పుష్ప రాజు , అల్లు సత్యమూర్తి తదితరులు ఉన్నారు.

# నేటితో ముగియనున్న దేవి (తీర్థ) మహోత్సవాలు

- జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన
- పలు వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు బుధవారం ( నేటితో ) ముగియనున్నాయి. గత నాలుగు రోజులపాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ నెల 8న భీష్మ ఏకాదశి రోజు నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 12న చివరి రోజు జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన పదిమంది విజేతలకు రూ. 20 వేలు, రూ. 18 వేలు, రూ. 16 వేలు, రూ. 14 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందని ఎడ్లబల్లుకు ప్రయాణ చార్జీలు నిమిత్తం వెయ్యి రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రికి దేవరాపల్లిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, పాత బస్టాండ్ ఇట్లా వారి కాంప్లెక్స్ వద్ద, అంబేద్కర్ కాలనీ కళావేదిక వద్ద, మొండి వీధి వద్ద, శ్రీకృష్ణ కోవెల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరుకానున్నట్లు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. ఈ ఉత్సవాలకు భారీ లైటింగ్ తో పాటు భారీ మందుగుండు సామాగ్రి, కోలాటాలు, తప్పిడిగుళ్ళు, మంగళ వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవి ఆలయం వద్ద అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు భారీ సంఖ్యలో భక్తులు, బంధువులు, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి రానున్నారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై టి. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు.



# బంద్ విజయవంతం



**మాడుగుల అస్త్రం ప్రతినిధి:** శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పెట్టుబడులను ఆకర్షించందుకు 1/70చట్టం అడ్డుగా ఉందని, చట్టని సవరించాలని ప్రకటన చేయడాన్ని నిరసిస్తూ 48 గంటల మన్యం బంద్ మొదటి రోజు మంగళ వారం మండలంలో విజయవంతంగా ముగిసింది. మంగళవారం వారపు సంత సైతం రద్దు చేయడంతో పాటు ఒక దుకాణం కూడా తెరుచుకోలేదు.ప్రైవేట్, ప్రభుత్వ వాహనాలు స్వచ్ఛందంగా నిలిపివేసి బంద్ కు మద్దతు తెలిపారు. గిరిజన చట్టాలకు భంగం కలిగిస్తే ఉద్యమం తీవ్ర రూపం దాల్చితుందని నిరసన కారులు అన్నారు. రహదారి పైన వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు బంద్ కారణంగా పనిచెయలేదు. కొన్ని విద్య సంస్థలు మూత బడ్డాయి. బంద్ వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో కుండా పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.అన్ని వర్గాల సహకారంతో మొదటి రోజు బంద్ విజయవంతం అయింది. ఈ బంద్ లో కూటమి నాయకులు మినహా పలు ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రతిపక్ష , పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పేదల ఆశయాలు నెరవేర్చిన ప్రభుత్వం

**ప్రత్యాయనం కన్న శాశ్వతం మిన్న.. కారం సురేష్ బాబు**



**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం గిరిజనుల స్థిరాస్తి 1/70 చట్టం ద్వారా భద్రపరచబడినది ధనికుడు పేదవాడు అని వ్యత్యాసాలు లేకుండా పెద%డ% ధనిక అనే కార్యక్రమాల ద్వారా సంపన్నులనుచేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందని, శాసనసభ స్పీకర్ మాటలకు పక్కదారి పట్టిస్తున్నారని ఎవరు నమ్మవద్దని తెలియజేస్తూ 1/70 చట్టం పరిరక్షించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలియజేస్తూ గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల సాంస్కృతి సంప్రదాయాలు కనుగుణంగా గిరిజన ప్రాంత ప్రజల స్థితిగతుల తెలిసిన వారి వారి ప్రాంతాల్లోనే మెరుగుపరిచి జీవో నెంబర్ 3 ద్వారా పదవ తరగతి పూర్తి చేయకపోయినా గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజలకు విద్యాభ్యాసాలు అందించాలని ఎన్నో ఉద్యోగాలు ఏర్పాటు చేసి వారి కుటుంబాలకి భద్రత కల్పించడంలో తెలుగుదేశం పార్టీ పేదల ఆశయాలు నెరవేర్చిందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ద్వారా నెరవేరుస్తుంది అని కూడా తెలియజేస్తూ పేద గిరిజనులను సంపన్నులుగా చేయాలని విజనరి ఆశయమని గత ప్రభుత్వం 100 రూపాయల అప్పు చేసి పది రూపాయలు వెల్ఫేర్ ద్వారా ప్రజలకు అందించిందని ప్రజలకు అందించిన సొమ్ము ప్రజల నుండే పన్నుల రూపంలో వసూలు చేస్తూ అప్పుల ఊబిలో నెట్టిందని గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎన్డీఏ కూటమి ద్వారా జరగకూడదని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆర్థిక వనరులు సృష్టించే రాష్ట్రాన్ని కాపాడాలని విజనరీ ముందుకెళ్లడం జరుగుతుందని ప్రత్యాయనం కన్నా శాశ్వతం మిన్న అనే విధంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేదవాడి మనోభావాలకు అనుగుణంగా పేదవాడిగా తెలియజేయడం జరుగుతుందని ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలియజేయడం జరుగుతుంది.

# ఎన్నికల సామాగ్రిని తనిఖీచేసిన అధికారులు

**కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయపార్టీ నాయకులు**



**(ప్రకాశం పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** స్థానిక మామిడిపాలెంలోని గోదాములో ఉన్న గత ఎన్నికలలో పనిచెయ్యని వి.వి.ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను మంగళవారం బెంగళూరులోని బెల్ కంపెనీకి అధికారులు తరలించారు. జిల్లా రెవెన్యూ అధికారి .బి.చిన ఓబులేసు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఈ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబందించి వీ.వీ.ప్యాట్స్ 35, బ్యాలెట్ యూనిట్స్ 16, కంట్రోల్ యూనిట్స్ 10 కలిపి మొత్తం 61 యూనిట్లను బెల్ కంపెనీకి పంపించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి కోనేటి వెంకటరావు, బిజెపి నుండి గుర్రం సత్య నారాయణ, దండే శ్రీను , వైసీపీ నుండి దామరాజు క్రాంతి కుమార్,కాంగ్రెస్ నుండి షేక్ రసూల్ , బియస్పి నుండి వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు

ప్రజల అస్త్రం

బుధవారం
12 -2-2025



## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలిపించండి

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం దొమ్మేరు, కుమార దేవం, పెనకల మెట్ట, ధర్మవరం, కాపవరం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలు కోపరేట్ సొసైటీ బ్యాంకుల ఉద్యోగస్తులను కలిసి కరపత్రం అందజేసి పట్టుభద్రులకు ఉపాధి, ఉద్యోగం కల్పించడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ వట్టికూటి వెంకటేశ్వరరావు ఎంపీపీ కాకర్ల నారాయుడు దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు కొవ్వూరు రూరల్ బిజెపి మండల ప్రెసిడెంట్ దేగల సునీత కస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం వైసిపి ప్రాకులాట



**మాడుగుల అస్త్రం ప్రతినిధి:** రాజకీయ లబ్ధి కోసం వైసిపి పార్టీ నేతలు ప్రాకులాటపడుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శి లు వంతలకొండలరావు, కిముడు కళ్యాణం మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 11, 12వ తేదీల్లో జరుగబోయే మన్యం బంద్ పై వైసిపి నేతలు లేనిపోని అపోహాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయ లబ్దికోసం ప్రాకులాడుతున్నారు తప్ప గిరిజనులపై ,గిరిజన చట్టాలు,హక్కులుపై కాదన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు చంద్రబాబు నాయుడు 1/70యాక్ట్ ను పూర్తి స్థాయిలోఅమలుచేస్తామని,దానిని నిర్వీర్యం చేసే అవకాశం ఎవ్వరికీ లేదని,గిరిజన ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో బ్రాండ్ వాల్యూ తీసుకువస్తామని చెప్పారని,అలాగే, విద్య, వైద్యం,రోడ్లు,మంచినీటి సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తామని చెప్పారన్నారు.దీనిని బట్టి 1/70 చట్టానికి తెలుగు దేశం పార్టీ వ్యతిరేకం కాదని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమిరెడ్డి నాగబ్బై, గసాడి రెడ్డి బాబు , రీమల కొండబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.జి. మాడుగుల

ఈ రోజు స్థానిక పత్రిక మిత్రులతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శి లు వంతలకొండలరావు, కిముడు కళ్యాణం లు మాట్లాడుతూ 11, 12వ తేదీల్లో జరుగబోయే మన్యం బంద్ గూర్చి వైసిపి నేతలు లేనిపోని అపోహాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయ లబ్దికోసం ప్రకులాడుతున్నారు తప్ప గిరిజనులపై ,గిరిజన చట్టాలు,హక్కులుపై కాదని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ 1/70యాక్ట్ ను పూర్తి స్థాయిలో అమలుచేస్తామని,దానిని నిర్వీర్యం చేసే అవకాశం ఎవ్వరికీ లేదని,గిరిజన ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో బ్రాండ్ వాల్యూ తీసుకువస్తామని చెప్పారని,అలాగే, విద్య, వైద్యం,రోడ్లు,మంచినీటి సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తామని చెప్పారన్నారు.దీనిని బట్టి 1/70 చట్టానికి తెలుగు దేశం పార్టీ వ్యతిరేకం కాదని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమిరెడ్డి నాగబ్బై, గసాడి రెడ్డి బాబు , రీమల కొండబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యన్నకు లేని నిబంధనలు ఆదివాసీలకా?: ఆదివాసీ జెఎసి



**జికె వీధీ/అనంతగిరి.,అస్త్రం ప్రతినిధి** : అయ్యన్నకు లేని నిబంధనలు ఆదివాసీలకా అని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆదివాసీలను అవమాన పరుస్తూ, ఆదివాసీల భూముల రక్షణ కౌవశమైన 1/70 భూబదాలయింపు నిషేధచట్టాన్ని సవరించాలన్నారు,ఆయన వ్యాఖ్యలు సమర్ధనీయమేనని కొంతమంది ఆదివాసేతరులు బహిరంగంగా మాట్లాడితే లేని నిబంధనలు,ఆదివాసీలు రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ ప్రకటిస్తే రాష్ట్రంలో ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)అమలులో ఉందని,కోడ్ ని ఉల్లంఘిస్తే కేసులు పెడతామని పోలీసులు బంద్ నిర్వహాలకు నోటీసులు ఇచ్చి భయపెట్టడం సమంజసం కాదని,ఈ దేశ మూలవాసులైనా ఆదివాసీలమీద,ఆదివాసీల చట్టాల మీద నోరు పారేసుకున్న అయ్యన్న పాత్రుడు మీద సుమోటాగా కేసు పెట్టండని పోలీసులకు రాజబాబు సూచించారు.

# భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలి

### పలువురు ఉద్యోగులకు సోకాజ్ నోటీసులు

### ప్రకాశంజిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా





**(ప్రకాశం పిబ్రవరి 11అస్త్రంన్యూస్ ):** భూముల రీసర్వేలో లోపాలు ఉండరాదని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె సంతనూతలపాడు మండలంలోని వేములపాడు గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. ఈ గ్రామంలో 400కు పైగా ఎకరాలను సర్వే చేశామని, విలేజ్ బౌండరీ కూడా సర్వే చేశామని, ప్రభుత్వ భూముల సర్వే 50 శాతం పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంతమంది రైతులకు సంబంధించిన భూములను ఈరోజు సర్వే చేశారు? ఎన్ని టీములు ఫీల్డ్ విజిట్లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. ఏడుగురు రైతులకు సంబంధించిన 30 ఎకరాలను సర్వే చేశామని అధికారులు చెప్పారు. దీనితో ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న ద్వారా ఇద్దరు రైతులకు ఫోన్ చేయించారు. ఎన్ని రోజుల ముందుగా సర్వేకు సంబంధించిన నోటీసులు ఇచ్చారు? మీ సమక్షంలోనే భూములను సర్వే చేశారా? అని ఆర్డీవో ద్వారా ఆరా తీశారు. 5 టీములకుగాను ఒక్క టీము మాత్రమే ఫీల్డ్ లో ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ మిగిలిన నాలుగు టీములకు షోకాజు నోటీసులు జారీచేయాలని సర్వే శాఖ సహాయ సంచాలకులు శ్రీ.గౌస్ భాషాను ఆదేశించారు. అనంతరం వేములపాడు సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. భూముల రికార్డులకు సంబంధించిన ఆన్లైన్ వెబ్ సైటును పరిశీలించారు. భూముల మ్యుటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం తహసీల్దారు కార్యాలయాన్ని కూడా ఆమె తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దారు ఆదిలక్ష్మి, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది ఉన్నారు.



## అనుమతించిన ప్రాంతాలలోనే గ్రానైటివేర్థాలను వేయాలి

### ఎమ్మెల్యే Dr ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

**అస్త్రం న్యూస్, కనిగిరి :**అనుమతించిన ప్రాంతాలలోని గ్రానైట్ వ్యర్థాలను వేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో మైనింగ్, R&B అధికారులు మరియు గ్రానైట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రానైట్ వ్యర్థాల వ్యవహారంలో ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, నిర్దేశించిన నియమావళి ప్రకారం గ్రానైట్ వ్యర్థాలను నిర్వహించాలని అన్నారు, గ్రానైట్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని, పరిసరాల పర్యావరణం దెబ్బతింటుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వారికి సూచించారు. ఇటువంటి వ్యవహారంలో మైనింగ్ శాఖ, %=ఢదీ% అధికారులు కఠినంగా వ్యవహరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వ్యర్థాల తరలింపులో వాహనాలకు సైతం రవాణా శాఖ నియమాలు పాటించేలా సూచనలు వాటిపై ఉంచాలన్నారు. గ్రానైట్ యజమానులు సైతం ప్రభుత్వ నిబంధనలను పాటించి, వ్యర్థాలను వర్గీకరించి, తగిన ప్రదేశాల్లోనే వాటిని తరలించేలా వారికి తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో మైనింగ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా నిర్మూలనకు చర్యలు తీసుకోండి

### జిల్లా వైద్యధికారులను ఆదేశించిన మలేరియా డిప్యూటీ డైరెక్టర్

**(ప్రకాశం పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖా మలేరియా డిప్యూటి డైరెక్టర్ రామనాథరావు ప్రకాశం జిల్లా మలేరియా ఆఫీసు నుసందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా టంగుటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రము ను సందర్శించారు. అదేవిధముగా డెంగ్యూ కేసులు వచ్చిన ఏరియా ను పరిశీలించారు. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లును ఆయన కార్యాలములో మర్యాదపూర్వకంగా కలసి ప్రస్తుతం జిల్లాలో అమలు అవుతున్న జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం గురించి వివరించడం జరిగినది.ఈ సందర్భముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ మలేరియా డెంగ్యూ మరియు ఇతర దోమల వలన సంక్రమించు వ్యాధులను నివారించుటకు అన్ని లైన్ డిపార్ట్మెంట్ వారి సహాయ సహకారములతో స్వర్ణాంధ్ర లక్ష్యములతో ముందుకు పోవాలని సూచించినారు డైరెక్టర్ తో జిల్లా మలేరియా అధికారి యన్. మధుసూదన రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా లో డెంగ్యూ మరియు మలేరియా కేసులు పెరగకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని మలేరియా అధికారికి సూచించినారు. సచివాలయం పరిదిలో ఏ.యన్.యమ్ లు వెక్టార్ కంట్రోల్ యాప్ లో దోమల పెరుగుదల ప్రదేశాలను గుర్తించి అప్లోడ్ చేపించ వలసినదిగా సూచించారు. ఈయన వెంట డాక్టర్ శ్రవణ్ కుమార్ మలేరియా సబ్ యూనిట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఒకవైపు గిరిజన హక్కులు కాపాడుకునేందుకు పోరాటాలు

### మరోవైపు యధావిధిగా అక్రమ నిర్మాణాలు

### ఎమ్మెల్యే ఆదేశాలు భేఖాతర్...?





**అల్లూరి జిల్లా,హుకుంపేట, అస్త్రం ప్రతినిధి :** నేడు రాష్ట్రం మొత్తం ఆదివాసీలకు సంబంధించి గిరిజనుల హక్కులు చట్టాలు కాపాడుకునేందుకు గిరిజనులందరూ మమేకమై 48 గంటలు నిర్వీర్యం పోరాటానికి దిగితే మరోవైపు హుకుంపేట ప్రధాన కేంద్రంలో ఆదివాసీల చట్టాలు మాకు భేఖాతర్ అంటూ నిర్మాణాలు చేపడుతున్నారు. పై ఫోటోలో ఉన్న షాపులన్నీ ఒకే వ్యక్తికి చెందినవి ఆయన కట్టడం వాటిని విక్రయించడం యధావిధిగా మారిపోయిందనే ఆరోపణలు లేకపోలేదు. దీనిపై ఎమ్మెల్యే సైతం ఆగ్రహం వ్యక్తం చేసి దీనిని తక్షణమే నిలిపివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మాటలు కూడా పట్టించుకోని అధికారులు అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. గిరిజనులు ఎన్నుకున్న గిరిజన నాయకుడు చెప్పిన మాటలు కూడా అధికారులు వినటం లేదంటే దీని వెనక కారణం ఏమిటి అనేది నేడు ప్రశ్నార్థకంగా మారింది. చట్టపరంగా శాశ్వత భవనాల కట్టకూడదని గిరిజనేతరులకు తెలుసు కానీ మేము పూర్వకాలపు నుండి ఇక్కడ ఉన్నాము మేము జీవనం సాగించేందుకు ఒక షాపుఉంటే తప్పేంటని ప్రశ్నిస్తుంటారు. దానికి ఏనాడు గిరిజన సంఘాలు గాని గిరిజనులు గాని వ్యతిరేకించలేదు కానీ నేడు ఒకవైపు బహుళ అంతస్తులు భవనాలు కడుతున్నారు మరోవైపు నాలుగైదు షాపులు కట్టి వాటిని అద్దెలకి ఇస్తున్నారు.అమ్ముకుంటున్నారు వాడుక భాషలో చెప్పాలంటే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. వీళ్ళకి అధికారులు కొమ్ముకాస్తున్నారు జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి హుకుంపేట ప్రధాన కేంద్రంలో గిరిజన సంఘాల పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నప్పుడు స్పందించి హుటాహుటిని చేరుకొని చర్యలు తీసుకొని అక్రమ భవనాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేస్తే సంబంధిత అధికారులు తలలు ఊపుతారు తప్ప తరువాత చర్యలు తీసుకోరు దానికి నిదర్శనం పై ఫోటోలో ఉన్న భవనమే ఈ భవనం పై చర్యలు తీసుకోమని సాక్షాత్తు గిరిజన సంక్షేమ అధికారి అయిన పిఓ అభిషేక్ నేరుగా వచ్చి చర్యలు తీసుకోమని చెబితే సరేనని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చిన అధికారులు నేడు వాళ్ళ దగ్గర ఆ పత్రాలు ఈ పత్రాలు ఉన్నాయని చెబుతున్నారు జిల్లా అధికారులు పరిశీలించినప్పుడు లేని పత్రాలు నేడు ఎలా వచ్చాయి అనేది సంబంధిత అధికారులను జిల్లా అధికారులే ప్రశ్నించాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆనాడు జరిగిన తీరు వీడియోలు తో సహా రాబోయే స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు సమర్పించి పత్రికలు మీడియాల ముందు బహిర్గతం చేస్తామని పలువురు తెలిపారు.



## సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన తప్పనిసరి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్


### కే ఎస్ మెడికేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

**అస్త్రం న్యూస్, కనిగిరి :** పుట్టుకతోనే అందులుగా ఉన్న వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన పరీక్షలు తప్పనిసరని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో దివ్యాంగుల వికలత్వ పెన్షన్ పొందుతున్న వారికి సదరం పున పరిశీలనలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు కే ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగత్వం కలిగిన ప్రతి ఒక్కరికి సదరం ధ్రువీకరణ పత్రాలు అవసరమన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన చేయించుకోకపోతే పింఛన్ల అధికారులు చేపడతారన్నారు. వివిధ కేటగిరీల కింద పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెరిఫికేషన్ సక్రమంగా నిర్వర్తించాలని డాక్టర్స్ కు అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ డాక్టర్ సుబ్బయ్య డాక్టర్ తిరుపతి రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, చంటి, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్న భేషరత్ గా క్షమాపణలు చెప్పి తీరాలి

### ఆదివాసీ చట్టాలు జోలికి వస్తే ఊరుకోం - నీడ్స్" సంస్థ రాష్ట్ర కన్వీనర్,

### జై భారత్,ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగం లక్ష్మణ్



**అనంతగిరి అస్త్రం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హెూదాలో ఉన్న చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టం సవరణ చేయాలని ఉద్దేశ్యం పూర్వకంగా చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని "నీడ్స్" సంస్థ రాష్ట్ర కన్వీనర్, జై భారత్,ఆంధ్రప్రదేశ్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగం లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా మాట్లాడిన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకొని ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయ్యన్న వ్యాఖ్యలు వెనక తీసుకొనేనంతవరకు గిరిజనులు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రకారాలుగా నిరసనలు, ర్యాలీలు చేస్తూనే ఉంటామన్నారు,మంగళవారం, బుధవారం జరిగేనిరసనలు,ర్యాలీలు, ధర్నాలు ఈ ప్రభుత్వంకు ఒక చెంపపెట్టుకావాలన్నారు,ఇకమీదట ఏ రాజకీయ నాయకుడైన ఆదివాసీ చట్టాల కోసం మాట్లాడాలంటే గుండెలో వణుకుపుట్టాలని హెచ్చరించారు,అందుకు ప్రతి గిరిజనుడు మేలుకొని మొదటి రోజు రాష్ట్ర మన్యం బందును సక్సెస్ చేసినట్టే రెండవ రోజు అనగా బుధవారం కూడా బందు ను విజవంతం చేయగలిగితే మన బలం ఏంటో ప్రభుత్వ పెద్దలకు అర్థం అవుతుందన్నారు.

## ఖోఖో విజేత శివారెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్

**(ప్రకాశం పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలలా వ్యాప్తిచెందేలా భారత ఖోఖో జట్టులోని 15మందిలో, ముఖ్యంగా "ప్రపంచ కప్"ను సొంతం చేసుకోవడానికి ప్రధాన కారణమైన భారత ఆణిముత్యం, ప్రకాశం ముద్దుబిడ్డ, ముండ్లమూరు మండల మారుమూల గ్రామం ఈదర నివాసి పోతిరెడ్డి.శివారెడ్డిని,ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఘనంగా తన చాంబర్ లో మంగళవారం ఘనంగా సన్మానించారు.మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ భారత ఆణిముత్యంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో,శివారెడ్డి గురువు మేకల సీతారామిరెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబరు కపురం శ్రీనివాసరెడ్డి,డియస్ డిఓ రాజరాజేశ్వరి,ఖోఖో అషోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుర్రా భాస్కరావు,షేక్ సాధిక్ ,మెలిక అంకమరావు తదతరులు పాల్గొన్నారు.



# 1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ . దినేష్ కుమార్





**పాడేరు అస్త్రం ప్రతినిధి :** 1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గిరిజన లేదని జిల్లా కలెక్టర్ చట్టాలను , హక్కులను పరిరక్షిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని పేర్కొన్నారు. 1/70 చట్టాన్నిరద్దు చేస్తారనే అపోహాలను గిరిజనులు నమ్మవద్దన్నారు. గిరిజన సంఘాల నేతలు, జె ఎసి నేతలతో మంగళవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులకు భంగం కలగకుండా గిరిజన చట్టాలను పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. గిరిజన సంఘాల నేతల అభిప్రాయాలను సావధానంగా విని వాటికీ వివరణ ఇచ్చారు. గిరిజన సంఘాల వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లామని దాని మీద ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసారని చెప్పారు. మంగళవారం ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారని చెప్పారు.గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1/70 చట్టం మార్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వెల్లడించారని అన్నారు. జిల్లాలో 600 ఎల్ ?? ఆర్ కేసులు ఉన్నాయని మూడు,నాలుగు నెలలో పరిష్కరిస్తామన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు పరిరక్షణకు ఐటిడిఏ లలో ట్రైబల్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తామన్నారు. తాహశీల్దారుల వద్ద అపరిష్కృ తంగా ఉన్న కేసులపై సమీక్షిస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి జరగడం లేదని స్పీకర్ వాఖ్యానించారని చట్టం రద్దు చేయాలని అసలేదని వివరణ ఇచ్చారు. 1/70 చట్టం తీసేస్తామని స్పీకర్ చెప్పలేదని అన్నారని చెప్పారు. నిర్వహిస్తామన్నారు. అసధికార ఆక్రమణలపై గిరిజనుల ఆదాయం పెంచడానికి సమావేశం ఉపాధి అవకాశాలు కల్పనకు పర్యాటకులు గిరిజన హెూంస్టేలలో బస చేసేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. సేవా రంగంలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. గిరిజనేతరులు వీడియోలు పెట్టి ఏదో మాట్లాడితే గిరిజన ప్రాంతంలో చెల్లుబాటు కాదన్నారు. గిరిజన ప్రాంతంలో సర్వ హక్కులు గిరిజనులకే చెందుతాయన్నారు. గిరిజన సంక్షేమ ఎస్ డిసిలను నియమించామని ఎస్ డి సి (గిరిజన సంక్షేమ) విభాగాన్ని బలోపేతం చేస్తామన్నారు.గిరిజన సంఘాల నేతలు అప్పల నర్స, రామారావు దొర, తడబారికి సురేష్ తదిరులు మాట్లాడుతూ గిరిజన సంఘాల నేతల వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లినందుకు జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియజేసారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు ఎంతమంది ఉన్నారో వివరాలు సేకరించాలని కోరారు. తామరాపల్లి, యూ.చీడిపాలెంలో నకిలీ కుల దృప పత్రాలతో సర్పంచ్ పదవులకు పోటీ చేసారని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పాడేరు ఎన్డీసి కార్యాలయంలో సిబ్బంది కొరత వలన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అనంతగిరి హైడ్రో పవర్ ప్రాజెక్టుపై కలెక్టర్ దృష్టి పెట్టాలన్నారు. గిరిజనేతరుల ఓటును మైదాన ప్రాంతాలకు బదలాయించాలని కోరారు.ఈ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మానవతసంస్థఆధ్వర్యంలో స్కూల్ కి ప్రింటర్ బహుకరణ

**(కనిగిరి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** కనిగిరి మోడల్ స్కూల్ కి మానవత సమస్త ఆధ్వర్యంలో స్థానిక డిఎస్పి చేతుల మీదుగా ప్రింటర్ ను వైస్ ప్రిన్సిపల్ రమణయ్యకి అందజేశారు. ఈ కార్యక్రమానికి విజేత కాలేజీ కరస్పాండెంట్, మానవత సమస్త ఉపాధ్యక్షులు పసుపులేటి అరుణోదర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్లకు కు అలవాటు పడి వారి అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారని రాబోయే కాలానికి విద్యార్థులు మార్గదర్శకులుగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.మోడల్ స్కూల్ హాస్టల్ కనిగిరి కి దూరంగా ఉన్నందున పోలీసువారిని రాత్రివేళలా ఒక కానిస్టేబుల్ ను అడగగా వారు అంగీకరించి ఏర్పాటు చేస్తామని తెలిపారు, ఈ క్రమంలో మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్ డిఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ కో కన్వీనర్ గుత్తి శ్రీధర్,మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు,అధ్యక్షులు తాని గుండాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఆదిచర్ల వెంకటేశ్వర్లు,జాయింట్ డైరెక్టర్ కోమటిగుంట్ల బాబురావు, శ్రీనివాసరావు, నీలిశెట్టి గురవయ్య, తులసి,కానిస్టేబుల్ నాయక్, హాస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిని భయపెడుతున్న కొండచిలువలు

### భయాందోళనకు గురౌతున్న పట్టణ ప్రజలు

**(పొదిలి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** పొదిలి పరిచరప్రాంతాలలో ఇటీవల కొండచిలువలు సంచరించడంతో పట్టణప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. ఇటీవల చిన్నచెరువు, ఎబియం కాంపౌడ్ పరిచరప్రాంతాలలో కొండచిలువ సంచరించినట్లు స్థానికులు తెలిపారు. సోమవారం రాత్రి పట్టణ పరిధిలోని ఆక్సఫర్డ్ స్కూల్ దగ్గర ఓ వెంచర్ లో ప్రోక్లేన్ న్ తో పనులు చేస్తుండగా పెద్ద కొండచిలువ కనపడటంతో ఆపరేటర్ భయభ్రాంతులకు లోనయ్యారు. వెంచర్ ప్రక్కనే ఆక్సఫర్డ్ స్కూల్ ఉండటం అందులో రాత్రి పూటకావడంతో పెద్ద ప్రమాదంతప్పింది. సంబందిత ఫారెస్ట్ అధికారులు కొండచిలువలపై ద్రుష్టిపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు



## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ ఎన్నికల ప్రచారం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి జీవి సుందర్ ప్రచారం కొవ్వూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగులను కలిసి కరపత్రం అందించి. ఉద్యోగస్తుల నిరుద్యోగుల సమస్యను పరిష్కరిస్తానని మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వెయ్యాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దారం గిరి, శాఖ పుల్లారావు, కప్పల రాజేష్, మాస ఆనంద్, గొర్రె శరత్ బాబు, దాకే ధర్మరాజు, జుత్తుక చరణ్, సంజీవ్, బంగార్రాజు పాల్గొన్నారు.

## రైతులందరూ భూఆధార్ నమోదు చేసుకోవాలి



**గొలుగొండ అస్త్రం ప్రతినిధి:** గొలుగొండ మండలంలలో ప్రతి ఒక్క రైతు భూ ఆధార్ లేదా పార్మర్ రిజస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సుధారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల25 వ తేది వరకు చివరి అవకాశం అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ పథకాలను సరైన లబ్దిదారులు పొందేందుకు భూఆధార్ ఉపయోగపడుతుందన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ వంటి పథకాలు అందాలంటే భూ ఆధార్ తప్పనిసరిగా రైతులు నమోదు చేసుకోవాలన్నారు.కాబట్టి రైతులందరూ అశ్రద్ధ చేయకుండా మీ దగ్గరలోని రైతు సేవాకేంద్రంలో పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు మరియు ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకువెల్లి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లి భూఆధార్ నమోదు చేసుకోవాలన్నారు.

# మాయమవుతున్న ఆదివాసుని చట్టాలు

### 1/70 జోలికి వస్తే ఖబడ్దార్ అయ్యన్న.

### జీవో నెంబర్ 3 ను మరిచిన ముఖ్యమంత్రి.

### చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.



**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయలఅయ్యన్నపాత్రుడు1/70చట్టం ను సవరణ చేయాలనీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గిరిజన సంఘం అఖిలపక్షం నిర్వహించిన బందును అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలం, కించుమండ జాతీయ రహదారి పై గిరిజన యువకులు, పెద్దలు, వర్తక సంఘం, మోటార్ యూనియన్ పెద్ద ఎత్తున్న బందులో పాల్గొని మండుటెండను కూడ లెక్క చేయకుండా ఖబ్దార్ అయ్యన్న అంటూ నినాదాలు చేస్తూ గిరిజనుల చట్టాల జోలికి వచ్చే రాజకీయ నాయకులకు పుట్టగతులు ఉండవు. అంటూ బందును మొదటి రోజు విజేవంతంగా పూర్తిచేసారు.ఈ సందర్భంగా కించుమండ సర్పంచ్ జాన్ విన్సెంట్ మాట్లాడుతూ గిరిజనుల ఉద్యోగ ఉపాధి జీవో నెంబర్ 3ను సాక్షతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరుకు మహాసభ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి గిరిజన ప్రాంతంలో గిరిజనులకు 100%రిజర్వేషన్ తో పాటుగా 100% ఉద్యోగాలు గిరిజనులకు కల్పించాలి . ఇకమీదట గిరిజనుల చట్టాలను హక్కులను కలరాసేవారికి మా ఉడుందెబ్బ రుచిచూపిస్తాము అంటూ హెచ్చరికాలు జరిచేసారు.ఈ బందులో గ్రామ పెద్దలు యువకులు, రాజకీయ నాయకులు, మోటార్ యునిన్, వర్తక సంఘం వారు పాల్గొనడం జరిగింది,

# అక్రమంగా తరలిపోతున్న మూగజీవాలు

## చోద్యం చూస్తున్న అధికారులు

## స్పందించని ప్రజాప్రతినిధులు




**దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి :** హిందువులు భక్తి భావనతో పూజించే గోవులను అక్రమంగా తరలిస్తున్న అధికార యంత్రాంగం స్పందించకపోవడం గోవులను అక్రమంగా తరలించి కబేలాలకు విక్రయిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తుండడం పై సర్వత్రా విమర్శలు అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వేలాది పశువులు కబేలాలకు అక్రమంగా మంగళవారం శాసనసభ స్పీకర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ అల్లూరి సీతారామరాజు లో బంద్ చేపట్టిన విషయం తెలిసిందే. ఇంద్ర భాగంగా డుంబ్రిగూడ మండలంలో గిరిజన సంఘ నేతలు బంద్ నిర్వహిస్తున్న తరుణంలో అక్రమంగా పశువులను తరలిస్తు బొలెరో వాహనమును గుర్తించారు.మండల కేంద్రంనుండి కించుమండ జాతీయ రహదారి లో గిరిజన అఖిలపక్ష బందులో భాగంగా ధర్నాచేస్తుంటే నిలబెట్టిన వాహనాలలో ఒక బొలెరోవాహనం లో అక్రమంగా పశువులను తరలిస్తునట్టు తెలుసుకొని గ్రామసర్పంచ్ పెద్దలకు తెలియపరిచారు. అభంశుభం తెలియని మూగజీవులను



అక్రమంగా తరలిస్తున్నవారికపై కఠినమైన చర్యతీసుకోవాలి.కించుమండ గ్రామస్తులు డిమాండ్ చేసారు. ఈ సంఘటనపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేసి చూడాల్సిందే.



## గ్రాడ్యువిటీలను కలుస్తున్న కూటమి నేతలు

**దేవీపట్నం. అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లారంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం శరభవారం గ్రామంలో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి ఒకటవ బ్యాలెట్ పైన అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలనిగ్రాడ్యుయేట్స్ ని కూటమి నేతలు కలిసి అభ్యర్థిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర రావు,మంద్రు మందుసూదన్ రావు,కష్టడ్ ఇంచార్జ్ మాగపు బాబురావు, సీనియర్ నాయకులు జొన్నల నాని, కారం పోశమ్మ,కోసు శాంతకుమారి,యం ఆంజనేలు, జోనడా రాంబాబు, జోగి చిన్న కాసు, మడకం శ్రీనివాసురావు, సూరి నాన్ని,జోనల శ్రీను,కుజం తాతజీ,కొమరం నాగు,విరపురాజు విజయ్ పుట్టపాల్లి మలేష్, పాతాళ పండు , జనసేన పార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు, ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, సారపు ఉదయ్ కిరణ్, కోండ్ల సురేష్ రెడ్డి, ఐనవిల్లి భద్రం, మీడియా కొర్డినేటర్ కారం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యనున్న పోలీసులు

**(పొదిలి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** పొదిలి పట్టణ మరియు మండలంలోనీ




పలుగ్రామాలలో జరుగుచున్న నేరాలను కట్టడి చేయుటకు నూతనంగా 200 పోలీస్ నిఘా నేత్రాలను పోలీసులు ఏర్పాటు చెయ్యనున్నారు. అందులో భాగంగా పట్టణానికి చెందిన కొందరు దాతలు స్థానిక పోలీసులకు 14సిసి కెమెరాలు మంగళవారం అందించారు.రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్ మరియు గుడిపూడి మధులు 6 కెమెరాలు,సామంతపూడి నాగేశ్వరరావు 4 కెమెరాలు, సిహెచ్ ప్రకాష్ రావు 4 కెమెరాలను పొదిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.వేమనకు అందజేశారు



## ఘనంగా పండిత్ దీన్ దయాల్ వర్ధంతి వేడుకలు

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 11):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు పండిత్ దీన్ దయాల్, ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఈరోజు బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు ఏడపెల్లి పర్శరాములు, ఆధ్వర్యంలో వారి యొక్క చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు గంగిపల్లి స్వామి కుమార్, సారంపల్లి రాజు,గంగాధర్ చారీ,, రాజురి కిరణ్,తుమ్మనపెల్లి కిరణ్,లక్ష్మణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు,

## సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

**పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఒడిస్తాం అంటున్న మాజీ సర్పంచ్ లు.**

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 11):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తాజా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి, సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్య చేస్తున్నారు. అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన పంచాయతీ రాజ్ మినిస్టర్ సీతక్క, ఆర్థిక శాఖ మంత్రి%ఉ% ఉప ముఖ్యమంత్రి, అసెంబ్లీ సాక్షిగా 10 లక్షల రూపాయలు లోపు త్వరలో చెల్లిస్తామని చెప్పి, సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందు అడుగు వేస్తుంది, సర్పంచుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించాలని సర్పంచ్ల పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులారా ఏకంకండి నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తాం. సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులకు విడుదల చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేదంటే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బొంద పెడతామని తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ హెచ్చరించారు





## హెల్మెట్ దరించి ప్రాణాలు కాపాడుకోవాలి

**సిఐ సోమశేఖర్ ఎస్సై ప్రేమ్ కుమార్**

**(కొండేపి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** ప్రతిఒక్క ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ దరించిప్రాణాలు నిలుపుకోవాలని కొండేపి సిఐ, ఎస్సై లు సోమశేఖర్ ప్రేమ్ కుమార్ లు అన్నారు.కొండేపి మండల పరిధిలో కొండేపి పెరిదేపి రోడ్డు నందు సిఐ కొండేపి జి సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్ మరియు సిబ్బంది సమక్షంలో హెల్మెట్ ధరించిన వారికి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా వీరి దగ్గర నుంచి ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. తప్పకుండా ద్విచక్రం నడిపే వారు మరియు వారి వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ లేనటువంటి వారిని కొండేపి మండలంలోకి అనుమతించకుండా తిప్పి పంపడం జరిగింది. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాక్టర్లు డోర్లు ఓపెన్ చేసి ప్రయాణం చేయరాదని కూలీలను ట్రాక్టర్లలో,ఆటోలలో అధికలోడ్ తో ప్రయాణం చేయరాదని పోలీస్ సూచనలు పాటించని వారిపై చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

## ఏ ఏల్ పురం లో క్యాన్సర్ పై అవహహన సదస్సు




**గొలుగొండ అస్త్రం ప్రతినిధి:** గొలుగొండ మండలం ఏ ఏల్ పురం గ్రామంలో మంగళవారం క్యాన్సర్ పై అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిడివో గౌరీ మాట్లాడుతూ క్యాన్సర్ లో ఎన్ని రకాలు ఉన్నాయో వాటి గురించి వివరించి ఈ క్యాన్సర్ అనే మహమ్మారి గురించి ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాలన్నారు.క్యాన్సర్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంతో ఎదురుకోవాలని అన్నారు.క్యాన్సర్ ని ఆదిలోనే గుర్తించి తద్వారా చికిత్స వేగవంతం చేయడం ద్వారా దానిని అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపియం కరుణానిది,సూపర్వైజర్ సత్య,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## జంతర్ మంతర్ వద్ద కనిగిరి ఏవోఐ యూనియన్ సభ్యులు




**(కనిగిరి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా లో ఎల్ ఐ సి కనిగిరి శాటిలైట్ కార్యాలయం నుండి ,కందుకూరు బ్రాంచ్ నుండి అనేకమంది ఏవోఐ యూనియన్ ఆధ్వర్యంలో వెళ్లారు. జీవిత బీమా సంస్థలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానాలకు వ్యతిరేకంగా ఏ ఓ ఐ యూనియన్ సిఐటియు మంగళవారం ధర్నా చేపట్టారు. జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణలో భాగంగా,నూరు శాతం విదేశీప్రత్యక్షపెట్టుబడులుఅనుమతించేందుకు ,మరియు ఏజెంట్ల సంక్షేమంలో కోత విధించేందుకు, కార్పొరేషన్ ను మనుగడకే ఇబ్బంది కలిగించే విధమైన సంస్కరణను బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చింది. పాలసీదారుని వయస్సు 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు తగ్గించినందుకు, పాలసీల పైజిఎస్టి ని ఎత్తివేయాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని ఏజెంట్లకు గతంలో మాదిరి కమిషన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎల్ ఐ సి ఏఓఐ సిఐటియు అనుబంధ యూనియన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు బెజవాడ శివయ్య పి మహేష్, సౌత్ సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య, మరియు కనిగిరి ఎస్ ఓ.అధ్యక్షులు కాకర్ల సత్యనారాయణ, ఎదురు మాల్యాద్రిరెడ్డి,పువ్వాడి తిరు పతయ్య ,ఒంగోలు నుండి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతం గా మన్యం బంద్

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** మండలంలో చేపట్టిన బంద్ మొదటి రోజు విజయవంతం అయింది.అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం పై అనిచిత వ్యాఖ్యలు చేసిన సభాపతి స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెనక్కి తీసుకోవాలని మంగళవారం కొయ్యూరు లో చేపట్టిన మన్యం బంద్ కార్యక్రమం లో ఆదివాసీ ప్రజా చైతన్య సంఘం అధ్యక్షుడు జిల్లా సభ్యులు పాడి లవరాజు.గిరిజన సంఘం అధ్యక్షుడు సరుమూర్తి సూరి బాబు,శ్యామల వరలక్ష్మి, సుమర్ల సూరిబాబు,నర్శి కృష్ణ, ప్రజ సంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు. బుధవారం బంద్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు.



## నెహ్రు యువ కేంద్ర మై భారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్

**వేములవాడ(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 11):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రం లో నెహ్రూ యువ కేంద్ర %ఉ% మై భారత్ మరియు శివసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ పరిధిలోని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షెటిల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు, ప్రారంభించారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు నేటి సమాజంలో ప్రతి ఒక్కరు శారీరకంగా దృఢంగా ఉండాలని రోజువారి తమ సమయంలో కొద్ది సమయాన్ని వ్యాయామానికి కేటాయిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం కబడ్డీ మొదటి స్థానం చెక్కపల్లి మరియు వాలీబాల్ మొదటి స్థానం జేఎస్టీయూ అగ్రహారం క్రీడా సామాగ్రి అందించడం జరిగింది. రన్నింగ్





బ్యాట్మింటన్ షాట్ పుట్ వారికి మెడల్స్ సర్టిఫికెట్స్ మెమొంటోస్ క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెహ్రు యువ కేంద్ర మాజీ వాలంటరీ గంగిపెల్లి స్వామి కుమార్,నిర్వాహకులు శివసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దొగ్గలి గంగరాజు, యూత్ సభ్యులు మైలారం రాజు, తుమ్ ప్రవీణ్, చందనం సాయి వరుణ్, బొల్లం విగ్నేష్ ,పిట్టల లక్కీ, మనోజ్, సాయి,చరణ్,గంగరాజు, రాజశేఖర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గానగంధర్వులు ఘంటసాలకు ఘననివాళులు

**(పొదిలి ఫిబ్రవరి 11అస్త్రంన్యూస్ ):** గాన గంధర్వులు పద్మశ్రీ ఘంటసాల 51వ వర్ధంతి వేడుకలు పొదిలిలో మంగళవారం ఘనంగ నిర్వహించారు.పట్టణంలోని స్థానిక త్యాగారాజ స్వామి కళాక్షేత్రంలో శతాబ్ది గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలోనాగశ్రీ,అపర్ణ.కృష్ణవేణి, శైలజ,,మాధవి,లక్ష్మి,జలాదిమోహన్,చాగంటిరమణయ్య,శివకోటి,మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

**విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నర్మాల తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**




**అస్త్రం ప్రతినిధి:గంభీరావుపేట,:** రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేత మరియు టీచర్ల చేత కుష్టు వ్యాధి నివారణ...



**అస్త్రం ప్రతినిధి:** తంగళ్ళపల్లి మండలంలోని డీఎంహెచ్ఓ . డా స్ రజిత మేడం, ఆదేశానుసారం డా. ఆఫీజా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ తంగళ్లపల్లి పిల్లలందరికి కుష్టి వ్యాధి పైన అవగాహన కల్పించి స్పర్శ్ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ ప్రోగ్రాం కండక్ట్ చేసి విద్యార్థుల చేత మరియు టీచర్ల చేత కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఈ ప్రోగ్రాంను ఉద్దేశించి డిపిఎంఓ ఈ దేవుసింగ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుంది, అశ్రద్ధ చేస్తే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది కావున చర్మంపై రాగి రంగు మచ్చలు స్పర్శ జ్ఞానం లేని ఎరుపు మచ్చలు ఉంటే ఎర్లీ స్టేజిలోనే హాస్పిటల్లో చూపించుకోవాలని అన్నారు, దీనికి చికిత్స ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో పూర్తిగా ఉచితంగా లభిస్తుంది అన్నారు, ఈ ప్రోగ్రాంలోడా. దీప్తి ఆయుష్ మెడికల్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్ రహనా ఇఫత్ , సతీష్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ ఎ ఎన్ ఎం, మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. పీహెచ్సీ తంగళ్ళపల్లి పీహెచ్సీ పరిధిలో ఉన్న గ్రామాల నుండి లెప్రసీ సస్పెక్టెడ్ కేసులను స్క్రీనింగ్ చేసి మందులను పంపిణీ చేయడం జరిగినది.



# అక్రమ ఇసుక డంపును పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### కేసు నమోదు చేసిన పోలీసులు



అస్త్రం ప్రతినిధి:బెజ్జంకి మండలంలో గాగిల్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా 40 టన్నుల ఇసుకను డంపు చేశారని సమాచారంతో సోమవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా టాస్కోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గాగిల్లాపూర్ గ్రామ శివారులో ఏపీ 23 %ఖుఎ% 33 14 నెంబర్ గల జెసిబి తో లింగారెడ్డి పల్లె గ్రామం సిద్ధిపేట మండలం కు చెందిన జెసిపి డ్రైవర్ రాజేష్, బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన జెసిపి యజమాని గూడెం శ్రీను లు ఇద్దరు కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపు చేస్తున్నార ని పక్క సమాచారంతో సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్సు పోలీసులు, బెజ్జంకి పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్కోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైసు,మొరము మట్టి,అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేకరించిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్ధిపేట టాస్క్ ఫోర్సు అధికారులకు 8712667445, 871266 7446, 8712667447 అనే ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ మేరకు అక్రమంగా 40 టన్నుల ఇసుక ను డంపుచేసిన ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బెజ్జంకి పోలీసులు తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి ఆపన్నహస్తం

**ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ రూ.5000 ఆర్థిక సాయం**

**కొత్తూరు తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్ రూ.2,000 ఆర్థిక సాయం**

**చొప్పదండి/ధర్మారం, అస్త్రం, ఫిబ్రవరి 11:** ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన గుగులోత్ గోదాని అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్ అండగా నిలిచారు. నిరుపేద కుటుంబం కావడంతో కొలుముల ఫౌండేషన్ తరపున 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ గ్రామ ఇన్చార్జ్ పులకొల్ల లింగమూర్తి చేతుల మీదుగా అందజేశారు. అలాగే గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్ తనవంతుగా 2,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోతు రాజేశ్వరి రాజేశం నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ఎస్ఐ నారాయణరావుకు ప్రశంసా పత్రం.


**పెండింగ్ కేసులు త్వరగతిన**

**పరిష్కారంకు ఫలితం.**




**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా గుర్ల మండలం సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరావు పెండింగ్ కేసులు త్వరగతిన పరిష్కరించినందుకు ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆనందం వ్యక్తం చేసి మాట్లాడుతూ కేసుల పరిష్కార దిశగా మరింత కృషి చేస్తానని పేర్కొని ఎస్పీకు ధన్యవాదములు తెలిపారు.

## చీడిపల్లిలో గిరి నాగు హల్చల్



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని చీడిపల్లిలో గిరి నాగు హల్చల్ చేసింది. దీంతో గ్రామానికి చెందిన టిడిపి నేత మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నాయుడు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ అధికారుల సూచనలతో స్నేక్ క్యాచర్ 15 అడుగుల గిరినాగును పట్టుకొని అడవిలో పెట్టారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏపీ లిక్కర్ స్కాంపై పార్లమెంట్ లో ప్రస్తావించిన అనకాపల్లి ఎం.పీ



**అమరావతి అస్త్రం బ్యూరో** : మంగళవారం లోకసభలో జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు.ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలు గా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.మద్యం దుకాణాల్లో వైయస్ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యోగస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్ గా తీసుకోలేదన్నారు.ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు.వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపాయలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి : శ్రీరామ్ మురళి



**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ :** మండలంలోని రామాపురానికి చెందిన భూసిరాజు వంశీ 20 సంవత్సరాల వయసు గల వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి హర్షిత హాస్పిటల్ లో చికిత్స పొందుండగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరమని మానవతా సంస్థకు తెలియజేయగానే, గార్లపేట హైస్కూల్లో పనిచేస్తున్న, మాథ్స్ టీచర్, శ్రీరామ్ మురళి తను వెంటనే స్పందించి బ్లడ్ ఇవ్వడం జరిగింది. 26 సార్లు రక్తదానం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. యువత ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బ్లడ్ డొనేషన్ కి ముందుకు రాగలరని మనవి. ఈ కార్యక్రమంలో బచ్చు వెంగయ్య గుప్తా,వై. హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. బ్లడ్ డొనేట్ చేయడంలో మురళి ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం ఎంతో అభినందనీయమని, మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎంపి శేఖర్, ప్రెసిడెంట్ తాని గుండాల శ్రీనివాస్ రెడ్డి, విజేత డైరెక్టర్ అరుణోదర్ శ్రీరామ్ మురళికి అభినందనలు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీఎస్పీ

**సింగరాయకొండ : అస్త్రం న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా ఆయన స్టేషన్ ను పరిశీలించి సిబ్బంది యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి కేసులను త్వరితంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్సైకు ఆదేశాలు జారీ చేశారు.సందర్భంగా ఒంగోలు డిఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది పబ్లిక్ని అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా అలాగే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉంటూ వారి సమస్యలను త్వరతగతిన పరిష్కరించేలాగా చూడాలని సిబ్బందికి నిర్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సి ఐ సిహెచ్ హాజరత్తయ్య సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.



అస్త్రం

బుధవారం
12 -2-2025

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



**మఠంపల్లి, ఫిబ్రవరి 11,(అస్త్రం న్యూస్ ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజుర్ నగర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుచుకొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కానుక గా ఇస్తామని సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు భీముడు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన అభివృద్ధి ప్రధాత రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తమ విజయాన్ని కానుక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలులోకి తెచ్చి వాటిని అమలు పరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.

## ఆటో బోల్తా 11 మందికి గాయాలు





అస్త్రం ప్రతినిధి:వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడగా, గాయపడిన వారిని ఏరియా ఆసుపత్రి వేములవాడ తరలించారు. అందులో ఒకరికి తలకి తీవ్ర గాయం అవడం వల్ల కరీంనగర్ కి తరలించారు.మరొకరిని సిరిసిల్ల కి తరలించారు.మిగిలిన 9 మందిలో ఇద్దరికీ ఎముకలు విరగగా వారిని ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేస్తున్నారు.మిగిలిన ఏడుగురు చిన్న గాయాలు కాగా అందరికీ %శ% రే లు తీసి ప్రథమ చికిత్స చేసి పంపారు. జిల్లా వైద్యాధికారి డా. రజిత పరామర్శించారు.జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ జా గారు క్షతగాత్రులకు అవసరమయిన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.స్థానిక ఎం ఎల్ ఎ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు సూపెరింటెంట్ డా.పెంచలయ్య కి ఫోన్ చేసి వారికి అవసరమయిన వైద్యం అందించాలని తెలియజేసారు . వైద్యులు డా పెంచలయ్య,డా.అనిల్,డా.చారి,డా.పరమేశ్వరి ఇతర సిబ్బంది సేవలు అందించారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల, చింతలచెరువు





**(కనిగిరి పిబ్రవరి 11 అస్త్రంన్యూస్ ):** సియస్ పురం మండలం అయ్యలూరివారిపల్లిలో నూతనంగా నిర్మించిన నూతన ఆలయంలో లక్ష్మీ మహాగణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలోకనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టలో భాగంగా రెండవ రోజు వేద పండితులు వేద మంత్రాలతో నిర్వహించిన హెూమం, ప్రత్యేక పూజలు, స్వామి వారి గ్రామోత్సవం లో వైసీపీ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి గారుపాల్గొన్నారు ఈ సందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,వైస్ ఎంపీపీలు భూమిరెడ్డి ప్రభంజన రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీను, సర్పంచ్ ముత్యాల భారతిరెడ్డి,వైస్సార్సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ ముత్యాల నారాయణ రెడ్డి,భూమిరెడ్డి వెంకటరెడ్డి,ముత్యాల రమణారెడ్డి,సన్నపురెడ్డి శివారెడ్డి,గూడపురెడ్డి రమణారెడ్డి, గూడపురెడ్డి తిరుపతిరెడ్డి,పెద్దిరెడ్డి రామిరెడ్డి,ముత్యాల తిరుమలరెడ్డి,గంటా శివరామి రెడ్డి,బనాల వెంకట నారాయణ,మునగాల రమణారెడ్డి,పాలగుళ్ళ వెంకటరెడ్డి,పాలగుళ్ళ నారాయణ రెడ్డి,పాలగుళ్ళ తిరుపతి రెడ్డి,పెద్దిరెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా వైసీపీ టియూసి అధ్యక్షులు మితికెల గురవయ్య,మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య,బైరెడ్డి తిరుపతి రెడ్డి,దుగ్గిరెడ్డి జయరెడ్డి,బసిరెడ్డి సుధాకర్ రెడ్డి,పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1/70చట్టం పటిష్ఠంగా అమలు చేస్తాం

### గిరిజన ప్రాంత ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు:


### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గ కేంద్రంలో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక విలేకర్ల సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో 1/70చట్టాన్ని కూటమి ప్రభుత్వము పటిష్టంగా అమలు చేస్తుందని వైసిపి పార్టీ ప్రలోభాలకు ఆదివాసులు ఎవ్వరు లొనుకవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ హక్కులను ఎవ్వరు భంగం కలిగించిన పార్టీ పదవులకు రాజీనామా చేసి ఉద్యమిస్తం అన్నారు. 1917 నుంచి 1959 దాక చేసిన చట్ట సవరణలు అన్ని ఆదివాసీ ప్రాంతంలో సర్వ హక్కులు అడివాసులదే అని స్పష్టం చేసి ఉన్నాయని 1960 సం,, శ్రీకాకుళం రైతంగా సాయుధ పోరాటం భూమి కోసం జరిగిన ఉద్యమంలో అనేకమంది పోరాట త్యాగ ఫలితమే 1/70చట్టం అని ఆదివాసీ ప్రాంతంలో గిరిజన నేతరులతో పాటు ప్రభుత్వము కూడా గిరిజన నేతరే అని సమతా జడ్జి మెంట్లో సుప్రీం కోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు 5 వా షెడ్యూల్ భూ భాగంలో సర్వ హక్కులు ఆదివాసులు దే అని భారత రాజ్యాంగం ఆర్టికల్ 244 లో స్పష్టంగా ఉందన్నారు.వైసిపి ప్రభుత్వంలో జి ఓ నెం 3. రద్దైనప్పుడు కనీసం రివ్యూ పిటిషన్ వెయ్యలేని దౌర్భాగ్యులు వైసిపి నాయకులూ కధ! గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలోనే ఐటిడిఎ లు ఏర్పాటు చేశాం అని 275 జి ఓ తెచ్చి అదివాసులతోనే అన్ ట్రినెడ్ డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామని విద్య అబివృద్ధి కోసం ప్రాథమిక పాఠశాలలు జూనియర్ కాలేజీలు,ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు అలాగే ఏజెన్సీలో బస్ డిపో, హాస్పిటల్స్ తో పాటు ఏర్పాటు చేశాం అని మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ అని అలాగే వైసిపి ప్రభుత్వ హయంలో విదేశి అంబేద్కర్ విద్యను బెస్ట్ అవైలబుల్ స్కూల్ సిట్స్ రద్దు చేసారని ట్రైకర్ ద్వారా అనేక సబ్సిడీ ఋణాలు పీవీటీజీ ఇతర కులాలకు ఇవ్వవలసి ఉన్నప్పటకి ఒక్కరికీ కూడా ఇవ్వలేని చేతకాని పరిపాలన వైసిపి ప్రభుత్వము దేఅన్నారు. ఆదివాసీ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కూటమి ప్రభుత్వందే అని అసెంబ్లీకి వెళ్ళని వైసిపి ఎంఎల్ఏ లను గెలిపించడం ఆదివాసుల దురదృష్టంమని వైసిపి మోసపూరిత అబద్ధపు వలలో పడవద్దని ఆదివాసీ ప్రజానీకానికి కోరుతున్నామని గిరిజన నేతరులకు సెంటున్నర భూమి పట్ట ఇవ్వాలని నాడు వైసిపి నిర్ణయించలేదా అని అది ఆదివాసీ హక్కుల చట్ట వ్యతిరేకం కదా అని వైసిపి పై ఆగ్రహం వ్యక్తం చేసారు.బోయ వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్పిస్తమని నాడు వైసిపి ప్రభుత్వము చెప్పలేదా అప్పుడూ వైసిపి నాయకులంతా ఎక్కడున్నారని ఇంకా ఆదివాసీ ప్రజలను మోసం చెసే కుట్రలు మానుకోవాలని లేనియెడల వైసిపి ప్రజా ఆగ్రహనికి గురికాక తప్పదనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రాణం తీసిన అబెండజోల్!!!?








**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** అల్లూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.నూలి పురుగులు నివారణ మాత్ర వికటించి ఐదేళ్ల కత్తుల రశ్మిత రెడ్డి అనే చిన్నారి మృతి చెందింది. మారేడుమిల్లి మండలంలోని తాడేపల్లి అంగన్వాడి కేంద్రంలో ఘటన చోటు చేసుకుంది. నులిపురుగుల నివారణ మాత్ర వేసిన కొద్ది నిమిషాల్లోనే నోటినిండా నురుగులు రావడంతో బాలికను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తల్లిదండ్రులు తరలించారు. బాలికను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భోజనం చేసిన వెంటనే నులిపురుగులు నివారణకు మాత్ర వేయడంతోనే మా పాపకి ఇలా ప్రాణాలు పోయాయని పాప తల్లిదండ్రులు కన్నీరు కన్నీరు పెట్టారు.

**ఘటనపై స్పందించిన అధికార యంత్రాంగం**



అల్లూరి జిల్లా, మారేడుమిల్లి (మం) తాడేపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో అన్నం తిన్న వెంటనే నులిపురుగుల మాత్రను తల్లి వేయడంతో, గొంతులో అడ్డం పడి చిన్నారి మృతి చెందడం బాధాకరం ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన చనిపోయిన నాలుగేళ్ల చిన్నారి కత్తుల రస్మిత వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మహిళా శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి విచారణకు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై

### అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడితే కఠిన చర్యలు : ఎస్సై ప్రేమ్ కుమార్



**కొండేపి : అస్త్రం న్యూస్:** మండలంలో పెరదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల మధ్యలో ఉన్న పొలాలలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు చేయగా పేకాట ఆడుతున్న 5 మంది అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి. 83,900/-రూపాయల నగదును 52 పేక ముక్కలను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్సై ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మండలం పరిధిలో ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని అలా తెలియపరిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలియజేశారు.

## బాలిక మృతికి కారణమైన పలువురు సస్పెండ్



**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** నులిపురుగుల మాత్రలు సరైన పద్ధతిలో వెయ్యనందున ఒక బాలిక మృతిచెందిన సంఘటనపై అంగన్వాడి సూపర్వైజర్ ని, ఆశ వర్కర్ ని, ఎ యన్ యం ను, అంగన్వాడి టీచర్ను, ఫార్మసిస్టును విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు సోమవారం ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో రంపచోడవరం ఇటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ మారేడుమిల్లి మండలం తాడేపల్లి గ్రామంలో కత్తుల వెంకటరెడ్డి, సుబ్బలక్ష్మి దంపతుల కత్తుల రేష్మిత ఐదు సంవత్సరాలు పాప నులిపురుగుల మాత్రలు పద్ధతి ప్రకారం బేబీకి మాత్రలు వెయ్యనందున బేబీ సీరియస్ అవ్వటం వలన వెంటనే రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించగా రేశ్మిత చనిపోవడం జరిగిందని అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన అంగన్వాడి సూపర్వైజర్ నీ, ఎ యన్ యం ను, ఆశ వర్కర్ ను, అంగన్వాడీ టీచర్ ను, ఫామ్ సిస్టను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సంబంధిత వైద్యాధికారులకు సోకజ్ నోటీసులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వెంటనే తాడేపల్లి గ్రామం సందర్శించి బేబీ ఏవిధంగా చనిపోయింది ఏవిధంగా మాత్రలు వేసింది కొన్ని వివరాలు సేకరించడం జరిగిందని అదేవిధంగా పూర్తి స్థాయిలో విచారణ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.